IslamHouse.com

مركز أصول
Osoul Center
www.osoulcenter.com

Rabwah

తెలుగు
Telugu
تلغو

# ఋజువు

## అన్ని సందర్భాలలో కేవలం అల్లాపైపు మాత్రమే మరలాలి అనేదానికి స్పష్టమైన ఆధారాలు


సంకలనం
**అబ్దుల్లా అల్ సాద్**

అనువాదం
**ముహమ్మద్ అసదుల్లా**

పునః సమీక్ష
**మంజూర్ అహ్మద్**
**ముహమ్మద్ అసదుల్లా ఉమరి**

# البرهان
# في وجوب اللجوء إلى الواحد الديان

تأليف

عبد الله بن عبد الرحمن السعد

ترجمة

أسد الله محمد أمان الله

مراجعة

الداعية منظور أحمد

తెలుగు
Telugu
تلغو

مركز أصول
Osoul Center
www.osoulcenter.com

This book has been conceived, prepared and designed by the Usool International Centre. All photos used in the book belong to the Usool Centre. The Centre hereby permits all Sunni Muslims to reprint and publish the book in any method and format on condition that 1) acknowledgement of the Usool Centre is clearly stated on all editions; and 2) no alteration or amendment of the text is introduced without reference to the Usool Centre. In the case of reprinting this book, the Centre strongly recommends maintaining high quality.

+966 504 442 532
+966 11 445 4900
+966 11 497 0126
P.O.BOX 29465 Riyadh 11457
osoul@rabwah.com
www.osoulcenter.com

بسم الله الرحمن الرحیم

إن الحمد لله نحمده، ونستعينه، ونعوذ بالله من شرور أنفسنا وسيئات أعمالنا، من يهده الله فلا مضل له، ومن يضلل فلا هادي له، وأشهد أن لا إله إلا الله وحده لا شريك له، وأشهد أن محمدًا عبده ورسوله صلى الله عليه وعلى آله وصحبه وسلم تسليمًا كثيرًا، أما بعد.

సర్వస్తుతులకు అర్హుడైన అల్లాకే స్తుతులన్నీ చెందుతాయి, ఆయన ఘనతలు, కీర్తి ప్రతిష్ఠలు లెక్కించలేనివి, సర్వ అనుగ్రహాలు ఆయానకు చెందినవే, ఆయనే ప్రధమం ఆయనే అంతము.

సర్వసృష్టికర్త అయిన అల్లా తప్ప వేరే ఆరాధ్య దైవం లేదని సాక్ష్యామిస్తున్నాను, ఆయనకెవరూ సాటిలేరు, ఆయన పోలిక లేనివాడు, ఆయనకు సరిసమానులెవ్వరూ లేరు మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఆయన దాసుడు మరియు ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను. ఆయనపై, ఆయన సహచరులపై శాంతి మరియు శుభాలు కురువుగాక.

అవసరాలు తీరడానికి, కష్టాలు, కడగండ్లు దూరమవడానికి, వ్యాధులు నయమవడానికి, సంతాన సాఫల్యానికి కేవలం సర్వసృష్టికర్త అయిన అల్లాహ్వైపు మాత్రమే మరలాలి. ఇలాంటి సందర్భాలలో అల్లాహ్వైపు మరలకుండా లాభముకానీ నష్టముకానీ కలిగించలేని సృష్టిలో భాగమైన అల్లాహ్యేతరులవైపు మరలడం అనేది అజ్ఞానం మరియు ఇస్లాంకు విరుద్ధం. దురదృష్టవశాత్తు ప్రస్తుతం చాలా మందిలో ఈ వైపరీత్యం ప్రబలి ఉంది. ఇలా చేయడం ఇస్లాంకు పూర్తి విరుద్ధమని ఫక్తు ఖురాను వాక్యాల ద్వారా ఆధారాలతో నిరూపించడం జరిగింది.

1

# ఒకటవ ఆధారం

## అల్లా తప్ప ఇతరులను వేడుకోవడం నుంచి నివారించబడింది

﴿ وَلَا تَدۡعُ مِن دُونِ ٱللَّهِ مَا لَا يَنفَعُكَ وَلَا يَضُرُّكَۖ فَإِن فَعَلۡتَ فَإِنَّكَ إِذٗا مِّنَ ٱلظَّٰلِمِينَ ﴾

[يونس: ١٠٦]

మరియు అల్లాహ్ ను వదలి నీకు లాభం గానీ మరియు నష్టం గానీ కలిగించలేని దానిని నీవు ప్రార్థించకు. ఒకవేళ నీవు అలా చేస్తే! నిశ్చయంగా, నీవు దుర్మార్గులలో చేరిన వాడవుతాడు."

﴿ وَمَنۡ أَضَلُّ مِمَّن يَدۡعُواْ مِن دُونِ ٱللَّهِ مَن لَّا يَسۡتَجِيبُ لَهُۥٓ إِلَىٰ يَوۡمِ ٱلۡقِيَٰمَةِ وَهُمۡ عَن دُعَآئِهِمۡ غَٰفِلُونَ ۝٥ وَإِذَا حُشِرَ ٱلنَّاسُ كَانُواْ لَهُمۡ أَعۡدَآءٗ وَكَانُواْ بِعِبَادَتِهِمۡ كَٰفِرِينَ ﴾

[الأحقاف: ٥، ٦]

మరియు అల్లాహ్ ను వదలి పునరుత్థాన దినం వరకు తమ ప్రార్థనలను విని సమాధాన మివ్వలేనటువంటి వారిని ప్రార్థించే వారి కంటే, ఎక్కువ మార్గభ్రష్టులెవరు? మరియు వారు (తమను ప్రార్థించే) వారి ప్రార్థనలను ఎరుగకుండా ఉన్నారు. మరియు మానవులను (పునరుత్థాన దినమున) సమావేశ పరచిబడినపుడు, (ఆరాధించబడిన) వారు! (తమను ఆరాధించిన) వారికి విరోధులై ఉంటారు. మరియు వారి ఆరాధనను తిరస్కరిస్తారు.

﴿وَأَنَّ ٱلۡمَسَٰجِدَ لِلَّهِ فَلَا تَدۡعُواْ مَعَ ٱللَّهِ أَحَدٗا﴾ [الجن: ١٨]

మరియు నిశ్చయంగా, మస్జిదులు అల్లాహ్ కొరకే ప్రత్యేకించబడ్డాయి. కావున వాటిలో అల్లాహ్ తో పాటు ఇతరులెవ్వరినీ ప్రార్థించకండి.

ఇటువంటి మరెన్నో ఆయతులు ఖురానులో ఉన్నాయి.

2

# రెండవ ఆధారం

కేవలం ఆయననే వేడుకోవాలని, దైవేతరులను వేడుకోకూడదని అల్లా ఆదేశిస్తున్నాడు,

﴿وَقَالَ رَبُّكُمُ ٱدۡعُونِيٓ أَسۡتَجِبۡ لَكُمۡۚ إِنَّ ٱلَّذِينَ يَسۡتَكۡبِرُونَ عَنۡ عِبَادَتِي سَيَدۡخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ﴾ [غافر: ٦٠]

మరియు మీ ప్రభువు ఇలా అన్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. నిశ్చయంగా, ఎవరైతే నా ప్రార్థనల పట్ల దురహంకారం చూపుతారో, వారు తప్పక అవమానితులై నరకంలో ప్రవేశించగలరు."

﴿وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌۖ أُجِيبُ دَعۡوَةَ ٱلدَّاعِ إِذَا دَعَانِۖ فَلۡيَسۡتَجِيبُواْ لِي وَلۡيُؤۡمِنُواْ بِي لَعَلَّهُمۡ يَرۡشُدُونَ﴾ [البقرة: ١٨٦]

మరియు నా దాసులు, నన్ను గురించి నిన్ను అడిగితే: "నేను (వారికి) అతి సమీపంలోనే ఉన్నాను. పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపు విని, జవాబిస్తాను. కాబట్టి వారు సరైన మార్గం పొందటానికి, నా ఆజ్ఞను అనుసరించాలి మరియు నా యందు విశ్వాసం కలిగి ఉంటాలి." అని, చెప్పు.

﴿أَمَّن يُجِيبُ ٱلۡمُضۡطَرَّ إِذَا دَعَاهُ وَيَكۡشِفُ ٱلسُّوٓءَ وَيَجۡعَلُكُمۡ خُلَفَآءَ ٱلۡأَرۡضِۗ أَءِلَٰهٞ مَّعَ ٱللَّهِۚ قَلِيلٗا مَّا تَذَكَّرُونَ﴾ [النمل:٦٢]

అనగా : అల్లాకు తప్ప మరెవరికైనా దీని శక్తి ఉందా అని ? జవాబు : దీనిని ఆయన ఒక్కడు మాత్రమే చేయగలదు.

ఏమీ? ఆయనే కాడా? బాధితుడు వేడుకున్నప్పుడు అతడి మొరను ఆలకించి ఆపదను తొలగించేవాడు మరియు భూమిలో మిమ్మల్ని ఉత్తరాధికారులుగా చేసినవాడు? ఏమీ? అల్లాహ్ తో పాటు మరొక దేవుడు ఎవడైనా ఉన్నాడా? మీరు ఆలోచించేది చాలా తక్కువ.

﴿ قُلْ أَمَرَ رَبِّي بِٱلْقِسْطِ ۖ وَأَقِيمُوا۟ وُجُوهَكُمْ عِندَ كُلِّ مَسْجِدٍ وَٱدْعُوهُ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ ۚ كَمَا بَدَأَكُمْ تَعُودُونَ ﴾ [الأعراف: ٢٩]

(ఓ ముహమ్మద్! వారితో) ఇలా అను: "నా ప్రభువు న్యాయాన్ని పాటించమని ఆదేశించాడు. మరియు మీరు ప్రతి మస్జిదులో (నమాజ్ లో) మీ ముఖాలను సరిగ్గా (ఆయన వైపునకే) మరల్చుకొని నమాజ్ ను పూర్తి శ్రద్ధతో నిర్వహించండి మరియు ధర్మాన్ని / ఆరాధనను (దీన్ ను) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకొని ఆయనను మాత్రమే ప్రార్థించండి." ఆయన మిమ్మల్ని మొదట సృష్టించినట్లు మీరు తిరిగి సృష్టించబడతారు.

﴿ هُوَ ٱلْحَىُّ لَآ إِلَٰهَ إِلَّا هُوَ فَٱدْعُوهُ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ ۗ ٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ ﴾ [غافر: ٦٥]

ఆయన సజీవుడు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, కావున మీరు ఆయననే ప్రార్థించండి! మీ ధర్మాన్ని (భక్తిని) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోండి. సర్వస్తోత్రాలకు అర్హుడు, సర్వలోకాల పోషకుడైన అల్లాహ్ మాత్రమే.

﴿ٱدۡعُواْ رَبَّكُمۡ تَضَرُّعٗا وَخُفۡيَةًۚ إِنَّهُۥ لَا يُحِبُّ ٱلۡمُعۡتَدِينَ ٥٥ وَلَا تُفۡسِدُواْ فِي ٱلۡأَرۡضِ بَعۡدَ إِصۡلَٰحِهَا وَٱدۡعُوهُ خَوۡفٗا وَطَمَعًاۚ إِنَّ رَحۡمَتَ ٱللَّهِ قَرِيبٞ مِّنَ ٱلۡمُحۡسِنِينَ﴾ [الأعراف: ٥٥-٥٦]

మీ ప్రభువును వినయంతో మరియు రహస్యంగా (మౌనంగా) ప్రార్థించండి. నిశ్చయంగా, ఆయన హద్దులు మీరే వారిని ప్రేమించడు. మరియు భూమిలో సంస్కరణ జరిగిన పిదప దానిలో కల్లోలాన్ని రేకెత్తించకండి మరియు భయంతో మరియు ఆశతో ఆయనను ప్రార్థించండి. నిశ్చయంగా, అల్లాహ్ కారుణ్యం సజ్జనులకు సమీపంలోనే ఉంది.

عَنْ عَبْدِاللَّهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ: "كُنْت خَلْفَ رَسُولِ اللَّهِ صلى الله عليه و سلم يَوْمًا، فَقَالَ: يَا غُلَامُ! إنِّي أُعَلِّمُك كَلِمَات: احْفَظْ اللَّهَ يَحْفَظْك، احْفَظْ اللَّهَ تَجِدْهُ تُجَاهَك، إذَا سَأَلْت فَاسْأَلْ اللَّهَ، وَإِذَا اسْتَعَنْت فَاسْتَعِنْ بِاَللَّهِ، وَاعْلَمْ أَنَّ الْأُمَّةَ لَوْ اجْتَمَعَتْ عَلَى أَنْ يَنْفَعُوك بِشَيْءٍ لَمْ يَنْفَعُوك إلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللَّهُ لَك، وَإِنْ اجْتَمَعُوا عَلَى أَنْ يَضُرُّوك بِشَيْءٍ لَمْ يَضُرُّوك إلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللَّهُ عَلَيْك؛ رُفِعَتْ الْأَقْلَامُ، وَجَفَّتْ الصُّحُفُ" . رَوَاهُ التِّرْمِذِيُّ

ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : ఒకరోజు నేను (వాహనం పై) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వెనక ఉన్నాను. అప్పుడు వారు నాతో ఇలా అన్నారు : ఓ అబ్బాయి ! నేను నీకు కొన్ని విషయాలు నేర్పిస్తాను : నువ్వు అల్లా (ధర్మం) ను కాపాడు అల్లా నిన్ను కాపాడతాడు, నువ్వు అల్లా (ధర్మం)

ను కాపాడు, నీవు అతనిని అత్యంత సమీపంగా పొందుతావు, నువ్వు ఏమైనా అడగాలని అనుకుంటే అల్లాహ్ నే అడుగు, నీవు సహాయాన్ని అడగాలనుకుంటుంటే అల్లాహ్ సహాయాన్ని అడుగు, ఒక విషయం గుర్తుపెట్టుకో ! జనాలందరూ కలసి నీకు ఏమైనా లాభం కలిగించాలనుకుంటే (విధిరాతలో) అల్లాహ్ ఎంత రాసి పెట్టుంటే అంతే నీకు లాభం కలిగించగలరు, జనాలందరూ కలిసి నీకు ఏమైనా నష్టం కలిగించాలనుకుంటే (విధిరాతలో) అల్లాహ్ ఎంత రాసి పెట్టుంటే అంతే నీకు నష్టం కలిగించగలరు. (రాసిన తరువాత) కలములు ఎత్తుకోబడ్డాయి, మరియు కాగితాలు ఆరిపోయాయి. (తిర్మిది)

3

# మూడవ ఆధారం

అల్లా తప్ప ఇతరులను వేడుకునే వాడు స్పష్టమైన అవిశ్వాసము మరియు బహుదైవారాధంకు పాల్పడినట్లేనాని అల్లా స్పష్టపడిచాడు.

﴿ وَمَن يَدۡعُ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ لَا بُرۡهَٰنَ لَهُۥ بِهِۦ فَإِنَّمَا حِسَابُهُۥ عِندَ رَبِّهِۦٓۚ إِنَّهُۥ لَا يُفۡلِحُ ٱلۡكَٰفِرُونَ ﴾ [المؤمنون: ١١٧]

ఇలా చేసే వాడు అవిశ్వాసి అని ఈ ఆయతు ద్వారా తెలుస్తోంది.

ఇక ఎవడైనా అల్లాహ్ తో పాటు మరొక దైవాన్ని - తన వద్ద దాని కొరకు ఎలాంటి ఆధారం లేకుండానే - ప్రార్థిస్తాడో, నిశ్చయంగా అతని లెక్క అతని ప్రభువు వద్ద ఉంది. నిశ్చయంగా, సత్యతిరస్కారులు సాఫల్యము పొందలేరు.

﴿ وَمَنۡ أَضَلُّ مِمَّن يَدۡعُواْ مِن دُونِ ٱللَّهِ مَن لَّا يَسۡتَجِيبُ لَهُۥٓ إِلَىٰ يَوۡمِ ٱلۡقِيَٰمَةِ وَهُمۡ عَن دُعَآئِهِمۡ غَٰفِلُونَ ۝٥ وَإِذَا حُشِرَ ٱلنَّاسُ كَانُواْ لَهُمۡ أَعۡدَآءٗ وَكَانُواْ بِعِبَادَتِهِمۡ كَٰفِرِينَ ﴾

[الأحقاف: ٥، ٦]

మరియు అల్లాహ్ ను వదలి పునరుత్థాన దినం వరకు తమ ప్రార్థనలను విని సమాధాన మివ్వలేనటువంటి వారిని ప్రార్థించే వారి కంటే, ఎక్కువ మార్గభ్రష్టులెవరు? మరియు వారు (తమను ప్రార్థించే) వారి ప్రార్థనలను ఎరుగకుండా ఉన్నారు.

మరియు మానవులను (పునరుత్థాన దినమున) సమావేశ పరచిబడినపుడు, (ఆరాధించబడిన) వారు! (తమను ఆరాధించిన) వారికి విరోధులై ఉంటారు. మరియు వారి ఆరాధనను తిరస్కరిస్తారు.

అల్లాయేతరులను వేడుకోవడాన్ని మించి మార్గ భ్రష్ట మరేదీ లేదని ఈ ఆయతులో అల్లా స్పష్ట పరుస్తున్నాడు.

﴿قُلۡ إِنَّمَآ أَدۡعُواْ رَبِّي وَلَآ أُشۡرِكُ بِهِۦٓ أَحَدٗا﴾ [الجن:٢٠]

“(ఓ ప్రవక్త వారు మీరు) ఇలా చెప్పండి : వాస్తవానికి నేను నా ప్రభువైను మాత్రమే వెదుకుంటాను మరియు అతనితో ఎవరినీ సాటి కల్పించను” (72-21)

అనగా వేడుకోలులో సృష్టిలో భాగమైన దేనినీ అల్లాతో భాగస్వామ్యాన్ని కల్పించను అని దీని అర్థం.

4

# నాల్గవ ఆధారం

అల్లా దృష్టిలో సృష్టి ఎంతగా ఎదిగినా కూడా అల్లా వారికి వారికి ప్రసాదించిన శక్తికి మించి వారు ఏమీ చేయాలేరు. ఆయన ముందు అందరూ దీనులే, వారు కూడా ఇతరుల మాదిరిగా మనుషులు మాత్రమే. ఇతరుల పరిస్థితులే వారికీ ఉంటాయి. అనగా తినడం, త్రాగడం, అనారోగ్యానికి గురవడం, చనిపోవడం వగైరా.

﴿يَٰٓأَيُّهَا ٱلنَّاسُ أَنتُمُ ٱلۡفُقَرَآءُ إِلَى ٱللَّهِۖ وَٱللَّهُ هُوَ ٱلۡغَنِيُّ ٱلۡحَمِيدُ﴾ [فاطر: ١٥]

ఓ మానవులారా! అల్లాహ్ అక్కర గలవారు మీరే! వాస్తవానికి అల్లాహ్ స్వయం సమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.

﴿فَقَالَ رَبِّ إِنِّي لِمَآ أَنزَلۡتَ إِلَيَّ مِنۡ خَيۡرٖ فَقِيرٞ﴾ [القصص: ٢٤]

"ఓ నా ప్రభూ! నీవు నాపై ఏ మేలును అవతరింపజేసినా, నేను దాని ఆవశ్యకత గలవాడనే!"

﴿وَإِذَا مَرِضۡتُ فَهُوَ يَشۡفِينِ﴾ [الشعراء: ٨٠]

మరియు నేను వ్యాధిగ్రస్తుడనైతే, ఆయనే నాకు స్వస్థత నిచ్చేవాడు.

ప్రవక్త ఏసు వారు మరియు వారి తల్లి కూడా సాధారణ మనుషులలాగే ఆహారం భుజించేవారు.

﴿مَّا ٱلۡمَسِيحُ ٱبۡنُ مَرۡيَمَ إِلَّا رَسُولٞ قَدۡ خَلَتۡ مِن قَبۡلِهِ ٱلرُّسُلُ وَأُمُّهُۥ صِدِّيقَةٞۖ كَانَا يَأۡكُلَانِ ٱلطَّعَامَۗ ٱنظُرۡ كَيۡفَ نُبَيِّنُ لَهُمُ ٱلۡأٓيَٰتِ ثُمَّ ٱنظُرۡ أَنَّىٰ يُؤۡفَكُونَ﴾ [المائدة: ٧٥]

మర్యమ్ కుమారుడు మసీహ్ (క్రీస్తు) కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అతనికి పూర్వం కూడా అనేక ప్రవక్తలు గతించారు. మరియు అతని తల్లి సత్యవతి (సిద్ధీఖహ్). వారిద్దరూ ఆహారం తినేవారు. చూడండి! మేము వారికి ఈ సూచనలను ఏ విధంగా స్పష్టపరిచామో! అయినా చూడండి! ఏ విధంగా వారు మోసగింపబడుతున్నారో (సత్యం నుండి మరలింపబడుతున్నారో)!

﴿قُلۡ فَمَن يَمۡلِكُ مِنَ ٱللَّهِ شَيۡـًٔا إِنۡ أَرَادَ أَن يُهۡلِكَ ٱلۡمَسِيحَ ٱبۡنَ مَرۡيَمَ وَأُمَّهُۥ وَمَن فِي ٱلۡأَرۡضِ جَمِيعٗا﴾ [المائدة: ١٧]

(ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "అల్లాహ్ గనక మర్యమ్ కుమారుడైన మసీహ్ (క్రీస్తు) ను అతని తల్లిని మరియు భూమిపై ఉన్న వారందరినీ, నాశనం చేయగోరితే, ఆయనను ఆపగల శక్తి ఎవరికి ఉంది?

﴿وَمَآ أَرۡسَلۡنَا قَبۡلَكَ مِنَ ٱلۡمُرۡسَلِينَ إِلَّآ إِنَّهُمۡ لَيَأۡكُلُونَ ٱلطَّعَامَ وَيَمۡشُونَ فِي ٱلۡأَسۡوَاقِۗ﴾ [الفرقان: ٢٠]

మరియు (ఓ ముహమ్మద్!) మేము నీకు పూర్వం పంపిన సందేశహరులు అందరూ నిశ్చయంగా, ఆహారం తినేవారే, వీధులలో సంచరించేవారే.

తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు.

﴿ إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُم مَّيِّتُونَ ﴾ [الزمر: ٣٠]

(ఓ ముహమ్మద్!) నిశ్చయంగా, (ఒక రోజు) నీవు మరణిస్తావు మరియు నిశ్చయంగా వారు కూడా మరణిస్తారు.

﴿ وَلَا تَقُولَنَّ لِشَاْىۡءٍ إِنِّي فَاعِلٞ ذَٰلِكَ غَدًا ٢٣ إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُۚ وَٱذۡكُر رَّبَّكَ إِذَا نَسِيتَ وَقُلۡ عَسَىٰٓ أَن يَهۡدِيَنِ رَبِّي لِأَقۡرَبَ مِنۡ هَٰذَا رَشَدٗا ﴾ [الكهف: ٢٣]

మరియు ఏ విషయాన్ని గురించి అయినా: "నేను ఈ పనిని రేపు చేస్తాను." అని అనకు - "అల్లాహ్ కోరితే తప్ప (ఇన్ షాఅ అల్లాహ్)!" అని అననిదే! మరియు నీ ప్రభువును స్మరించు, ఒకవేళ నీవు మరచిపోతే! ఇలా ప్రార్థించు: "బహుశా నా ప్రభువు నాకు సన్మార్గం వైపునకు దీని కంటే దగ్గరి త్రోవ చూపుతాడేమో!"

﴿ قُلۡ إِنَّمَآ أَنَا۠ بَشَرٞ مِّثۡلُكُمۡ يُوحَىٰٓ إِلَيَّ أَنَّمَآ إِلَٰهُكُمۡ إِلَٰهٞ وَٰحِدٞۖ فَمَن كَانَ يَرۡجُواْ لِقَآءَ رَبِّهِۦ فَلۡيَعۡمَلۡ عَمَلٗا صَٰلِحٗا وَلَا يُشۡرِكۡ بِعِبَادَةِ رَبِّهِۦٓ أَحَدَۢا ﴾ [الكهف: ١١٠]

(ఓ ప్రవక్తా!) ఇంకా ఇలా అను: "నిశ్చయంగా, నేను కూడా మీలాంటి ఒక మానవుడనే! నాపై దివ్యజ్ఞానం (వహీ) అవతరింపజేయబడింది. నిశ్చయంగా, మీ ఆరాధ్య దేవుడు ఆ ఏకైక దైవం (అల్లాహ్) మాత్రమే! కావున తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాలు చేయాలి. మరియు ఆరాధనలో తన ప్రభువుతో పాటు మరెవ్వరినీ భాగస్వాములుగా (షరీక్ లుగా) కల్పించుకోరాదు."

అంతే కాకుండా కొంత మంది ప్రవక్తలను వారి జాతి వారు చంపేశారని కూడా అల్లా సెలవిస్తున్నాడు

﴿أَفَكُلَّمَا جَآءَكُمۡ رَسُولُۢ بِمَا لَا تَهۡوَىٰٓ أَنفُسُكُمُ ٱسۡتَكۡبَرۡتُمۡ فَفَرِيقٗا كَذَّبۡتُمۡ وَفَرِيقٗا تَقۡتُلُونَ﴾ [البقرة: ٨٧]

ఏమీ? మీ మనోవాంఛలకు ప్రతికూలంగా ఉన్న దాన్ని తీసుకుని ఏ ప్రవక్త అయినా మీ వద్దకు వస్తే, మీరు వారి పట్ల దురహంకారంతో ప్రవర్తించలేదా? వారిలో కొందరిని మీరు అసత్యవాదులన్నారు, మరి కొందరిని చంపారు.

ఈ ఆయతులతో మనకు అవగతమయ్యేదేమిటంటే దుఆ, వేడుకోలు అనేది కేవలాం అల్లాకు మాత్రమే ఉండాలి, ఎందుకంటే ఆయనే పోషకుడు, సర్వ శక్తి మంతుడు. ఆయానను తప్ప ఆయన సృష్టిలో ఎవరినీ వేడుకోకూడదు, దుఆ చేయ కూడదు.

﴿إِنَّ ٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِ ٱللَّهِ عِبَادٌ أَمۡثَالُكُمۡۖ فَٱدۡعُوهُمۡ فَلۡيَسۡتَجِيبُواْ لَكُمۡ إِن كُنتُمۡ صَٰدِقِينَ﴾ [الأعراف: ١٩٤]

నిశ్చయంగా, మీరు అల్లాహ్ ను విడిచి ఎవరినైతే పిలుస్తున్నారో, వారు కూడా మీలాంటి దాసులే! మీరు వారిని పిలువండి, మీరు సత్యవంతులే అయితే మీ పిలుపుకు వారు సమాధానమివ్వాలి.

﴿يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ضُرِبَ مَثَلٞ فَٱسۡتَمِعُواْ لَهُۥٓۚ إِنَّ ٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِ ٱللَّهِ لَن يَخۡلُقُواْ ذُبَابٗا وَلَوِ ٱجۡتَمَعُواْ لَهُۥۖ وَإِن يَسۡلُبۡهُمُ ٱلذُّبَابُ شَيۡـٔٗا لَّا يَسۡتَنقِذُوهُ مِنۡهُۚ ضَعُفَ ٱلطَّالِبُ وَٱلۡمَطۡلُوبُ﴾ [الحج: ٧٣]

ఓ మానవులారా! ఒక ఉదాహరణ ఇవ్వబడుతోంది, దానిని శ్రద్ధగా వినండి! నిశ్చయంగా, మీరు అల్లాహ్ ను వదిలి ఎవరినైతే ప్రార్థిస్తున్నారో, వారంతా కలిసి ఒక్క ఈగను కూడా సృష్టించలేరు.

మరియు ఒకవేళ, ఆ ఈగ వారి నుండి ఏమైనా లాక్కొని పోయినా, వారు దానిని, దాని (ఆ ఈగ) నుండి విడిపించుకోనూ లేరు. ఎంత బలహీనులు, ఈ అర్థించేవారు మరియు అర్థించబడేవారు.

﴿وَٱلَّذِينَ يَقُولُونَ رَبَّنَا ٱصۡرِفۡ عَنَّا عَذَابَ جَهَنَّمَۖ إِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا﴾

[الفرقان: ٦٥]

మరియు ఎవరైతే: "ఓ మా ప్రభూ! మా నుండి నరకపు శిక్షను తొలగించు. నిశ్చయంగా, దాని శిక్ష ఎడతెగని పీడన" అని అంటారో!

5

# ఐదవ ఆధారం

ప్రవక్తలు, పుణ్య పురుషులు, దైవదూతలు అందరూ ప్రతి విషయంలో, అన్ని పరిస్థితులలో కేవలం అల్లాను మాత్రమే అడిగేవారు మరియు వేడుకునేవారు. మనము కూడా ప్రవక్తలనే అనుసరించాలి.

చేప కడుపులో ఉండిన తన ప్రవక్త యూనుస్ వారి గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు.

﴿ وَذَا ٱلنُّونِ إِذ ذَّهَبَ مُغَٰضِبًا فَظَنَّ أَن لَّن نَّقۡدِرَ عَلَيۡهِ فَنَادَىٰ فِي ٱلظُّلُمَٰتِ أَن
لَّآ إِلَٰهَ إِلَّآ أَنتَ سُبۡحَٰنَكَ إِنِّي كُنتُ مِنَ ٱلظَّٰلِمِينَ ﴾ [الأنبياء: ٨٧، ٨٨]

మరియు (జ్ఞాపకం చేసుకోండి) చేపవాడు (యూనుస్) - ఉద్రేకంతో వెళ్ళిపోతూ - మేము అతనిని పట్టుకోలేమని అనుకున్నాడు! కాని ఆ తరువాత, అంధకారాలలో చిక్కుకొని పోయినప్పుడు, ఇలా మొరపెట్టుకున్నాడు: "వాస్తవానికి నీవు (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, నిశ్చయంగా, నేనే అపరాధులలోని వాడను."

ప్రవక్త జకరియ్యా గురించి

﴿ وَزَكَرِيَّآ إِذۡ نَادَىٰ رَبَّهُۥ رَبِّ لَا تَذَرۡنِي فَرۡدٗا وَأَنتَ خَيۡرُ ٱلۡوَٰرِثِينَ ٨٩
فَٱسۡتَجَبۡنَا لَهُۥ وَوَهَبۡنَا لَهُۥ يَحۡيَىٰ وَأَصۡلَحۡنَا لَهُۥ زَوۡجَهُۥٓۚ إِنَّهُمۡ

كَانُوا۟ يُسَٰرِعُونَ فِى ٱلْخَيْرَٰتِ وَيَدْعُونَنَا رَغَبًا وَرَهَبًا ۖ وَكَانُوا۟ لَنَا خَٰشِعِينَ ﴾ [الأنبياء: ٨٩-٩٠]

మరియు (జ్ఞాపకం చేసుకోండి), జకరియ్యా తన ప్రభువును వేడుకున్నప్పుడు ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నన్ను ఒంటరివానిగా (సంతానహీనునిగా) వదలకు. నీవే సర్వశ్రేష్ఠమైన వారసుడవు!" అప్పుడు మేము అతని ప్రార్థనను అంగీకరించి అతని కొరకు అతని భార్యను (సంతానానికి) యోగ్యురాలుగా చేసి, అతనికి యహ్యాను ప్రసాదించాము. వాస్తవానికి వారు సత్కార్యాలు చేయటానికి పోటీ పడే వారు. మరియు శ్రద్ధతో మరియు భీతితో మమ్మల్ని ఆరాధించేవారు. మరియు మా సమక్షంలో వినమ్రులై ఉండేవారు.

తన ప్రవక్త అయ్యూబ్ గురించి

﴿ وَأَيُّوبَ إِذْ نَادَىٰ رَبَّهُۥٓ أَنِّى مَسَّنِىَ ٱلضُّرُّ وَأَنتَ أَرْحَمُ ٱلرَّٰحِمِينَ ﴿٨٣﴾ فَٱسْتَجَبْنَا لَهُۥ فَكَشَفْنَا مَا بِهِۦ مِن ضُرٍّ ۖ وَءَاتَيْنَٰهُ أَهْلَهُۥ وَمِثْلَهُم مَّعَهُمْ رَحْمَةً مِّنْ عِندِنَا وَذِكْرَىٰ لِلْعَٰبِدِينَ ﴾ [الأنبياء: ٨٣-٨٤]

మరియు (జ్ఞాపకం చేసుకోండి) అయ్యూబ్ తన ప్రభువును వేడుకున్నప్పుడు (ఇలా అన్నాడు): "నిశ్చయంగా, నన్ను బాధ (వ్యాధి) చుట్టుకున్నది. మరియు నీవే కరుణామయులలో కెల్లా గొప్ప కరుణామయుడవు.!" అప్పుడు మేము అతని (ప్రార్థనలు) అంగీకరించి, అతని బాధ నుండి అతనికి విముక్తి కలిగించాము. మరియు అతనికి, అతని కుటుంబ వాసులను తిరిగి ఇవ్వటమే గాక వారితో బాటు ఇంకా అంతమందిని ఎక్కువగా ఇచ్చి, దానిని మా నుండి ఒక ప్రత్యేక కరుణగా మరియు మమ్మల్ని ఆరాధించే

వారికి ఒక జ్ఞాపికగా చేశాము.

﴿ٱلَّذِينَ يَحۡمِلُونَ ٱلۡعَرۡشَ وَمَنۡ حَوۡلَهُۥ يُسَبِّحُونَ بِحَمۡدِ رَبِّهِمۡ وَيُؤۡمِنُونَ بِهِۦ وَيَسۡتَغۡفِرُونَ لِلَّذِينَ ءَامَنُواْ رَبَّنَا وَسِعۡتَ كُلَّ شَيۡءٖ رَّحۡمَةٗ وَعِلۡمٗا فَٱغۡفِرۡ لِلَّذِينَ تَابُواْ وَٱتَّبَعُواْ سَبِيلَكَ وَقِهِمۡ عَذَابَ ٱلۡجَحِيمِ ۝٧ رَبَّنَا وَأَدۡخِلۡهُمۡ جَنَّٰتِ عَدۡنٍ ٱلَّتِي وَعَدتَّهُمۡ وَمَن صَلَحَ مِنۡ ءَابَآئِهِمۡ وَأَزۡوَٰجِهِمۡ وَذُرِّيَّٰتِهِمۡۚ إِنَّكَ أَنتَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ﴾ [غافر: ٧-٨]

సింహాసనాన్ని (అర్ష్ ను) మోసేవారు మరియు దాని చుట్టూ ఉండేవారు (దైవదూతలు), తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయనను స్తుతిస్తూ ఉంటారు. మరియు ఆయన మీద విశ్వాసం కలిగి ఉంటారు. మరియు విశ్వసించిన వారి కొరకు క్షమాభిక్ష కోరుతూ: "ఓ మా ప్రభూ! నీవు నీ కారుణ్యం మరియు నీ జ్ఞానంతో ప్రతి దానిని ఆవరించి ఉన్నావు. కావున పశ్చాత్తాపంతో నీ వైపునకు మరలి, నీ మార్గాన్ని అనుసరించే వారిని క్షమించు; మరియు వారిని భగభగమండే నరకాగ్ని శిక్ష నుండి కాపాడు!" "ఓ మా ప్రభూ! ఇంకా వారిని, నీవు వాగ్దానం చేసిన, కలకాలముండే స్వర్గవనాలలో ప్రవేశింపజేయి మరియు వారి తండ్రులలో వారి సహవాసులలో (అజ్వాజ్ లలో) మరియు వారి సంతానంలో, సద్వర్తనులైన వారిని కూడా! నిశ్చయంగా నీవే సర్వశక్తిమంతుడవు, మహా వివేకవంతుడవు."

قال النبي ﷺ يوم بدر: «**اللهم إني أنشدك عهدك ووعدك، اللهم إن شئت لم تعبد**»، فأخذ أبو بكر بيده فقال: حسبك فخرج وهو يقول: «**سيهزم الجمع ويولون الدبر**».

ఇబ్నె అబాస్ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : బదర్(యుద్ధం) రోజున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : "ఓ మా ప్రభువా నేను నీ ప్రమాణము, వాగ్దానము సాక్షిగా వేడుకుంటున్నాను, నువ్వు ఆరాధించబడాలని కోరుకుంటుంటే గనక ఈ రోజు మాకు విజయాన్ని ప్రసాదించు" అప్పుడు అబూ బక్ర్ రదియల్లాహు అన్'హు వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి చేయి పట్టుకుని "ఈ (దుఆ) మీకు సరిపోతుంది" అని సెలవిచ్చారు. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు బయలుదేరుతూ ఈ ఆయతు పఠించారు.

"త్వరలోనే ఈ శక్తిగల వర్గం పరాజయం పొందుతుంది మరియు వీరందరూ వెన్ను చూపి పారిపోతారు" (54-45)

ఈ సంఘటన గురించి ఇబ్న్ మస్'ఊద్ రదియల్లాహు అన్'హు వారు ఇలా సెలవిస్తున్నారు : బద్ర్ రోజున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు తన ప్రభువు అల్లాతో ఇంత దీనంగా వేడుకోవడం, బతిమాలడం మేమెప్పుడూ చూడలేదు, విలువైన వస్తువు పోగొట్టుకున్న వ్యక్తి ఏ విధంగానైతే దానిని వెతుకుతూ దానికోసం జనాలను దీనంగా అడుగుతుంటాడో దానికన్నా ఎక్కువగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఆ రోజు తన ప్రభువుతో వేడుకోవడం మేము చూసాము. అబ్దుల్లా బిన్ మస్'ఊద్ వారి మరో హదీసులో వఖ్యాలు ఇలా ఉన్నాయి : "ఓ మా ప్రభువా నేను నీ ప్రమాణము, వాగ్దానము సాక్షిగా వేడుకుంటున్నాను, నువ్వు ఆరాధించబడాలని కోరుకుంటుంటే గనక ఈ రోజు మాకు విజయాన్ని ప్రసాదించు, ఇవాళ గనక ఈ కొద్దిమంది సమూహాన్ని

నువ్వు నాశనం చేస్తే మరలా నువ్వు ఆరాధించబడవు" ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు (మా వైపు) తిరిగారు (ఆ సమయంలో) వారి మోము పున్నమి చంద్రుడిలా అనిపించింది. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు : "సాయంకాలపు వేళలో శత్రువులు నాశనం అయ్యే ప్రదేశాలను చూస్తున్నట్టు ఉంది నాకు" (తబ్రానీ)

6

# ఆరవ ఆధారం

ఈ విశ్వంలో సర్వమూ అల్లాకు చెందినది, ఇదంతా ఆయన చేతులలోనే ఉంది, దీనిని ఆయనే నడిపిస్తున్నాడు, పాలిస్తున్నాడు కాబట్టి కేవలం ఆయనను మాత్రమే వేడుకోవడం తప్పనిసరి, ఎందుకంటే సర్వ సృష్టి ఆయనదే, సర్వాధికారాలు ఆయనవే, సర్వాదేశాలు ఆయనవే కాబట్టి.

﴿ٱلرَّحۡمَٰنُ عَلَى ٱلۡعَرۡشِ ٱسۡتَوَىٰ ۝٥ لَهُۥ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلۡأَرۡضِ وَمَا بَيۡنَهُمَا وَمَا تَحۡتَ ٱلثَّرَىٰ﴾ [طه: ٥- ٦]

ఆ కరుణామయుడు, సింహాసనం (అర్ష్)పై ఆసీనుడై ఉన్నాడు. ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ మరియు ఆ రెండింటి మధ్యనూ, ఇంకా నేల క్రిందనూ ఉన్న, సమస్తమూ ఆయనకు చెందినదే.

﴿يَعۡلَمُ مَا يَلِجُ فِي ٱلۡأَرۡضِ وَمَا يَخۡرُجُ مِنۡهَا وَمَا يَنزِلُ مِنَ ٱلسَّمَآءِ وَمَا يَعۡرُجُ فِيهَاۖ وَهُوَ مَعَكُمۡ أَيۡنَ مَا كُنتُمۡۚ وَٱللَّهُ بِمَا تَعۡمَلُونَ بَصِيرٞ﴾ [الحديد: ٤]

భూమిలోకి పోయేది మరియు దాని నుండి బయటికి వచ్చేది మరియు ఆకాశం నుండి దిగేది మరియు దానిలోకి ఎక్కేది అంతా ఆయనకు తెలుసు. మరియు మీరెక్కడున్నా ఆయన మీతో పాటు ఉంటాడు మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

﴿إِن تَدْعُوهُمْ لَا يَسْمَعُوا۟ دُعَآءَكُمْ وَلَوْ سَمِعُوا۟ مَا ٱسْتَجَابُوا۟ لَكُمْ ۖ وَيَوْمَ ٱلْقِيَـٰمَةِ يَكْفُرُونَ بِشِرْكِكُمْ ۚ وَلَا يُنَبِّئُكَ مِثْلُ خَبِيرٍ﴾ [فاطر: ١٤]

మీరు వారిని వేడుకొన్నప్పటికీ, వారు మీ ప్రార్థనలను వినలేరు, ఒకవేళ విన్నా, వారు మీకు జవాబివ్వలేరు. మరియు పునరుత్థాన దినమున మీరు కల్పించిన దైవత్వపు భాగస్వామ్యాన్ని వారు తిరస్కరిస్తారు. మరియు (సత్యాన్ని) గురించి నీకు ఆ సర్వం తెలిసినవాడు తెలిపినట్లు మరెవ్వరూ తెలుపజాలరు.

అల్లాహ్ ఎవరి అక్కరా లేని వాడు మరియు సర్వ జీవులూ సహాయం కోసం ఆయన వైపే మరాలుతాయి.

﴿ٱللَّهُ ٱلصَّمَدُ﴾ [الإخلاص: ٤]

తమ అవసరాలను తీర్చుకోవడానికి సృష్టిరాసులు ఎవరివైపు అయితే మరాలుతాయో ఆయనను "సమద్" అంటారు. (112-2)

7

# ఏడవ ఆధారం

కొన్ని సందర్భాలలో ప్రవక్తలు కోరుకున్న దానిని, వేడుకున్న దానినీ అల్లా స్వీకరించలేదని అల్లా పలుచోట్ల ఖురానులో ప్రస్తావిస్తున్నాడు.

﴿ إِنَّكَ لَا تَهۡدِي مَنۡ أَحۡبَبۡتَ وَلَٰكِنَّ ٱللَّهَ يَهۡدِي مَن يَشَآءُۚ وَهُوَ أَعۡلَمُ بِٱلۡمُهۡتَدِينَ ﴾

[القصص: ٥٦]

(ఓ ప్రవక్తా!) నిశ్చయంగా నీవు, నీకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వం చేయలేవు, కాని అల్లాహ్ తాను కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు. మరియు ఆయనకు మార్గదర్శకత్వం పొందే వారెవరో బాగా తెలుసు.

﴿ٱسۡتَغۡفِرۡ لَهُمۡ أَوۡ لَا تَسۡتَغۡفِرۡ لَهُمۡ إِن تَسۡتَغۡفِرۡ لَهُمۡ سَبۡعِينَ مَرَّةٗ فَلَن يَغۡفِرَ ٱللَّهُ لَهُمۡ ﴾ [التوبة: ٨٠]

(ఓ ప్రవక్తా!) నీవు వారి (కపట విశ్వాసుల) క్షమాపణ కొరకు వేడుకున్నా, లేదా వారి క్షమాపణ కొరకు వేడుకోక పోయినా ఒక్కటే - ఇంకా నీవు డెబ్బైసార్లు వారి క్షమాపణ కొరకు వేడుకున్నా - అల్లాహ్ వారిని క్షమించడు.

﴿ مَا كَانَ لِلنَّبِيِّ وَٱلَّذِينَ ءَامَنُوٓاْ أَن يَسۡتَغۡفِرُواْ لِلۡمُشۡرِكِينَ وَلَوۡ كَانُوٓاْ أُوْلِي قُرۡبَىٰ مِنۢ بَعۡدِ مَا تَبَيَّنَ لَهُمۡ أَنَّهُمۡ أَصۡحَٰبُ ٱلۡجَحِيمِ ﴾ [التوبة: ١١٣]

అల్లాహ్ కు సాటి కల్పించే వారు (ముష్రికులు), దగ్గరి బంధువులైనా, వారు నరకవాసులని వ్యక్తమైన తరువాత కూడా, ప్రవక్తకు మరియు విశ్వాసులకు వారి క్షమాపణకై ప్రార్థించటం తగదు.

﴿وَمَا كَانَ ٱسۡتِغۡفَارُ إِبۡرَٰهِيمَ لِأَبِيهِ إِلَّا عَن مَّوۡعِدَةٖ وَعَدَهَآ إِيَّاهُ فَلَمَّا تَبَيَّنَ لَهُۥٓ أَنَّهُۥ عَدُوّٞ لِّلَّهِ تَبَرَّأَ مِنۡهُۚ إِنَّ إِبۡرَٰهِيمَ لَأَوَّٰهٌ حَلِيمٞ﴾ [التوبة: ١١٤]

మరియు ఇబ్రాహీమ్ తన తండ్రి క్షమాపణ కొరకు ప్రార్థించింది కేవలం అతను అతడి (తన తండ్రి)తో చేసిన వాగ్దానం వల్లనే. కాని అతనికి, అతడు (తన తండ్రి) నిశ్చయంగా అల్లాహ్ కు శత్రువని స్పష్టమైనప్పుడు, అతను (ఇబ్రాహీమ్) అతడిని విడనాడాడు. వాస్తవానికి ఇబ్రాహీమ్ వినయ విధేయతలతో (అల్లాహ్ ను) అర్థించేవాడు, సహనశీలుడు.

﴿وَنَادَىٰ نُوحٞ رَّبَّهُۥ فَقَالَ رَبِّ إِنَّ ٱبۡنِي مِنۡ أَهۡلِي وَإِنَّ وَعۡدَكَ ٱلۡحَقُّ وَأَنتَ أَحۡكَمُ ٱلۡحَٰكِمِينَ ٤٥ قَالَ يَٰنُوحُ إِنَّهُۥ لَيۡسَ مِنۡ أَهۡلِكَۖ إِنَّهُۥ عَمَلٌ غَيۡرُ صَٰلِحٖۖ فَلَا تَسۡـَٔلۡنِ مَا لَيۡسَ لَكَ بِهِۦ عِلۡمٌۖ إِنِّيٓ أَعِظُكَ أَن تَكُونَ مِنَ ٱلۡجَٰهِلِينَ ٤٦ قَالَ رَبِّ إِنِّيٓ أَعُوذُ بِكَ أَنۡ أَسۡـَٔلَكَ مَا لَيۡسَ لِي بِهِۦ عِلۡمٞۖ وَإِلَّا تَغۡفِرۡ لِي وَتَرۡحَمۡنِيٓ أَكُن مِّنَ ٱلۡخَٰسِرِينَ﴾ [هود: ٤٥-٤٧]

మరియు నూహ్ తన ప్రభువును వేడుకుంటూ అన్నాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నా కుమారుడు నా కుటుంబంలోని వాడు! నీ వాగ్దానం సత్యమైనది మరియు నీవే సర్వోత్తమ న్యాయాధికారివి." ఆయన (అల్లాహ్) జవాబిచ్చాడు: "ఓ నూహ్! అతడు నిశ్చయంగా, నీ కుటుంబంలోని వాడు కాడు. నిశ్చయంగా, అతడి పనులు మంచివి కావు. కావున నీకు తెలియని విషయం

గురించి నన్ను అడగకు. నీవు కూడా మూఢులలో చేరిన వాడవు కావద్దు. అని నేను నిన్ను ఉపదేశిస్తున్నాను." నూహ్ ఇలా విన్నవించుకున్నాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నాకు తెలియని విషయాన్ని గురించి నిన్ను అడిగినందుకు, నేను నీ శరణు వేడుకుంటున్నాను. మరియు నీవు నన్ను క్షమించక పోతే, నన్ను కరణించక పోతే, నేను నష్టపోయిన వారిలో చేరుతాను."

ఉహద్ యుద్ధంలో ఏమి జరిగిందో ఒక సారి గమనించండి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి నాయకత్వంలో ఈ యుద్ధం జరుగుతున్నప్పుడు ముస్లిములందరూ శత్రువును ఓడించడానికి తమ శక్తియుక్తులన్నిటినీ ధారపోశారు, అయినా కూడా శత్రువును తమ ఆధీనంలోకి తీసుకురాలేక పోయారు.

వారికి సంభవించిన ఈ స్థితిని వివరిస్తూ అల్లా సూరా ఆలెఇమ్రాన్'లో శిక్షణ మరియు మా ర్గదర్శకంగా పలు ఆయతులు అవతరింపజేశాడు.

సిఫ్ఫీన్ యుద్ధంలో అలీ బిన్ అబీ తాలిబ్ రదియల్లాహు అన్'హు వారి విషయంలో ఏమి జరిగిందో ఒకసారి గమననించండి, ఎదురుగా ఉన్న తన విరోధులను ఓడించడానికి వీరోచితంగా పోరాడినా కూడా వారికి సాఖ్యపడలేదు.

అలాగే హుస్సైన్ రదియల్లాహు అన్'హు వారు తనను మరియు తన కుటుంబీకులను కాపాడడానికి ఉత్కృష్టమైన పోరాటం చేసినా కూడా విజయం సాధించలేకపోయారు.

అల్లాను కాకుండా అలీ రదియల్లాహు అన్'హు మరియు హుస్సైన్

రదియల్లాహు అన్'హు వారిని సహాయం కోసం అర్థించేవారి గురించి ఏమనాలి. వాళ్ళు తమనుతామే కాపాడుకోలేకపోయారు, జరిగిపోతున్నాదానిని నివారించలేకపోయారు, అల్లా యొక్క విధిని మార్చలేకపోయారు .

ఇదంతా ఒక యదార్థం, మన కళ్ల ముందు జరిగిన, మన బుద్ధీ జ్ఞానాలు అంగీకరించిన ఒక సత్యం. దీనిని ఎవరూ తిరస్కరించలేరు. అలీ మరియు హుస్సైన్ రదియల్లాహు అన్'హు వారు తమ క్లిష్ట సమయంలో కేవలం అల్లాను మాత్రమే వేడుకున్నారు, ఆయనకే తమ కష్టాన్ని మొరపెట్టుకున్నారు. అలీ రదియల్లాహు అన్'హు మరియు హుస్సైన్ రదియల్లాహు అన్'హు వారిని ప్రేమించేవారు కూడా ఆరాధన విషయంలో వీరినే అనుసరించాలి, వీరు ఎవరిని మొరపెట్టుకున్నారో అతనినే మొరపెట్టుకోవాలి. ఎందుకంటే జీవితపు ప్రతిసమస్య యొక్క పరిష్కారం కేవలం అల్లా దగ్గర మాత్రమే ఉంది.

కొందరు ఎంత అజ్ఞానంగా వ్యవహరిస్తారంటే ఒక సారి దైవగృహమైన కాబా దగ్గర అల్లాను పిలవాల్సిన చోట యా అలీ అని పిలుస్తుండడం కొందరు ధర్మ పండితుల కంటపడింది. అప్పుడు వారు మీరు ఎవరి గృహములో ఉన్నారు మరియు ఎవరిని పిలుస్తున్నారు అని వారిని ప్రశ్నించారు. మీరు ఒకరి ఇంటికి వెళ్లినప్పుడు మీకు ఏమైనా అవసరం వస్తే ఆ ఇంట్లో వారిని అడుగుతారా లేక పక్కింటి వారిని అడుగుతారా అని అడిగారు. దానికి వారు ఆ ఇంటివానినే పిలుస్తాము అని సమాధానమిచ్చారు మరియు అలా చేయడం నుండి వారు విరమించుకుని వారి మాటకు సమ్మతం పలికారు.

﴿ أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ يَدۡعُونَ يَبۡتَغُونَ إِلَىٰ رَبِّهِمُ ٱلۡوَسِيلَةَ أَيُّهُمۡ أَقۡرَبُ وَيَرۡجُونَ
رَحۡمَتَهُۥ وَيَخَافُونَ عَذَابَهُۥٓۚ إِنَّ عَذَابَ رَبِّكَ كَانَ مَحۡذُورٗا ﴾ [الإسراء: ٥٧]

వారు, ఎవరినైతే వీరు ప్రార్థిస్తున్నారో, వారే తమ ప్రభువు సాన్నిధ్యాన్ని పొందడానికి మార్గాన్ని వెతుకుతున్నారు. మరియు వారిలో ఆయనకు ఎవరు ఇక్కువ సాన్నిధ్యం పొందుతారో అని ప్రయత్నిస్తున్నారు. మరియు ఆయన కారుణ్యాన్ని ఆశిస్తున్నారు మరియు ఆయన శిక్షకు భయపడుతున్నారు. నిశ్చయంగా, నీ ప్రభువు శిక్ష , దానికి భయపడవలసినదే.

దీనిని మరో ఉదాహరణతో కూడా అర్థం చేసుకోవచ్చు: అల్లా ఒక వ్యక్తిని ఎంతో ధనవంతుడిగా చేశాడు మరియు సంతానం కూడా ఎక్కువగానే ఇచ్చాడు. ఆ తండ్రి తన పిల్లల్లాకు నా బిడ్డలారా ! మీకు ఎంత ధనం అవసరమొచ్చినా, ఏ అవసరాలు వచ్చినా కూడా నన్ను అడగండి అని చెప్పాడు. కానీ ఆ పిల్లలు అన్నీ సమకూర్చే తమ తండ్రిని అడగకుండా పక్కింటివారిని అడిగితే ఎలా ఉంటుంది ? ఇలా చేయడం అజ్ఞానం, మూర్ఖత్వం అనబడుతుంది. ఇది సృష్టిలో భాగమైన ఒక సాధారణ మనిషి గురించినది. మరి సర్వసృష్టికర్త అయిన అల్లాను కాకుండా మరెవరిని అడగగలం.

దాసులందరూ తమ అవసరాలను కేవలం తమ నిజమైన సృష్టికర్త అయిన  అల్లాను మాత్రమే అడగడం తప్పనిసరి. ఈ ప్రపంచంలో ప్రతిచిన్న మరియు పెద్ద పని కేవలం ఆయన ద్వారానే జరుగుతుంది. సృష్టిలో భాగమైన దేనికీ కూడా స్వతహాగా లాభము కానీ నష్టము కానీ కలిగించే శక్తి లేదు.

అల్లాయేతరులను పిలిచేవారు ప్రవక్తలు చేసిన అద్భుతాలను

ఆధారాలుగా చూపుతారు. ఉదాహరణకు మూసా అలైహిస్సలాం వారు రాయి పైన ఒక దెబ్బ కొట్టగానే అందులో ఉంది నీరు ఉబికి వచ్చాయి. అలాగే ఏసు వారు చనిపోయిన వారిని బ్రతికించేవారు మరియు పుట్టుగుడ్డివారిని వారి గుడ్డితనం దూరం చేసేవారు, కుష్టు వ్యాధిని నయం చేసేవారు వగైరా.

దీని సమాధానం :

1. యదార్థానికి ఈ అద్భుతాలన్నీ స్వతహాగా ప్రవక్తలవి కావు, ఇవి అల్లా ద్వారా ఇవ్వబడినవి.

﴿وَرَسُولًا إِلَىٰ بَنِيٓ إِسۡرَٰٓءِيلَ أَنِّي قَدۡ جِئۡتُكُم بِـَٔايَةٖ مِّن رَّبِّكُمۡ أَنِّيٓ أَخۡلُقُ لَكُم مِّنَ ٱلطِّينِ كَهَيۡـَٔةِ ٱلطَّيۡرِ فَأَنفُخُ فِيهِ فَيَكُونُ طَيۡرَۢا بِإِذۡنِ ٱللَّهِۖ وَأُبۡرِئُ ٱلۡأَكۡمَهَ وَٱلۡأَبۡرَصَ وَأُحۡيِ ٱلۡمَوۡتَىٰ بِإِذۡنِ ٱللَّهِ﴾ [آل عمران: ٤٩].

"మరియు అతనిని ఇస్రాయీల్ సంతతి వారి వైపుకు సందేసహరునిగా పంపాడు (అతను ఇలా అన్నాడు) : " నిశ్చయంగా నేను మీ ప్రభువు తరపునుండి మీ వద్దకు సూచన తీసుకొని వచ్చాను, నిశ్చయంగా నేను మీ కొరకు మట్టితో పక్షి ఆకారంలో ఒక బొమ్మను తయారు చేసి దానిలో శ్వాసను ఊదుతాను! అప్పుడది అల్లా ఆజ్ఞతో పక్షి అవుతుంది. మరియు నేను అల్లా ఆజ్ఞతో పుట్టు గ్రుడ్డిని, కుష్టు రోగిని బాగు చేస్తాను, మరియు మృతుణ్ణి బ్రతికిస్తాను".

ఏ అల్లా అయితే ప్రవక్తలకు అద్భుతాలను ప్రసాదించాడో ఆ అల్లానే దాసులందరూ ఆరాధించాలి.

2. దిగువ ఆయతులలో మనకు తెలిసేదేమంటే ప్రవక్తలందరూ కేవలం అల్లానే అడిగేవారు మరియు అతనినే ఆరాధించేవారు. దైవ ప్రవక్తల ఈ ఆదర్శాన్నే ప్రతి వ్యక్తీ అనుసరించాలి.

3. అల్లా తప్ప ఇతరులను వేడుకోకూడదని దిగువ ఆధారాల ద్వారా మనకు చాలా స్పష్టంగా తెలుస్తోంది.

అంతే కాకుండా మనకు సమర్ధత ఉన్న, చేయగలిగిన పనులను కూడా అల్లా ద్వారానే మొదలు పెట్టాలి అని కూడా తెలుస్తున్నది.

అబూ జాఫర్ మహమ్మద్ అల్ బాఖిర్ వారి ద్వారా చెప్పబడిన ఈ మాటను చూడండి. వారు ఇలా సెలవిచ్చారు : సృష్టిలో ఎవరికైనా సరే ఏమైనా అవసరం తలెత్తినప్పుడు దానిని పరిష్కరించడానికి అల్లాతోనే దానిని ప్రారంభించాలి.

8

# ఎనిమిదవ ఆధారం

కేవలం తనను మాత్రమే ఆరాధించాలని, సృష్టిలో భాగమైన దేనినీ ఆరాధించకూడదని అల్లా ఆదేశించాడనే విషయం మనకు తెలుసు, అన్నీ సందర్భాలలో దాసుడు తనని మాత్రమే వేడుకుంటే, అతనితోనే సహాయం అర్థిస్తే, ఆయనకు మాత్రమే శరణు వేడుకుంటే ఆయన సంతుష్ఠత చెందుతాడు.

దుఆ అనేది అల్లాకు ఇష్టమైన ఆరాధన అని మనకు ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది.

«يَنْزِلُ رَبُّنَا تَبَارَكَ وَتَعَالَى كُلَّ لَيْلَةٍ إِلَى السَّمَاءِ الدُّنْيَا حِينَ يَبْقَى ثُلُثُ اللَّيْلِ الآخِرُ يَقُولُ: مَنْ يَدْعُونِي، فَأَسْتَجِيبَ لَهُ مَنْ يَسْأَلُنِي فَأُعْطِيَهُ، مَنْ يَسْتَغْفِرُنِي فَأَغْفِرَ لَهُ»

అబూ హురైరా రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: శుభప్రదమైన, ఔన్నత్యం కలిగిన మన ప్రభువు అల్లాహ్ ప్రతిరోజు రాత్రి మూడోవంతు రేయి మిగిలిఉండగా చివరి ఆకాశానికి దిగివచ్చి ఇలా ప్రకటిస్తూ ఉంటాడు: నన్ను వేడుకునేవాడేవాడైనా ఉన్నాడా? నేను అతని వేడుకోలును ఆలకిస్తాను. నన్నెవరైనా అర్థించేవాడున్నాడా? నేను అతనికి ఇస్తాను. నన్నెవరైనా క్షమాపణ వేడుకునేవాడేవాడైనా ఉన్నాడా? నేను అతడిని క్షమిస్తాను.

దాసుల పట్ల అల్లా యొక్క ఈ కరుణను చూడండి! దాసులు తనని

అడగాలని ప్రతిరోజు రాత్రి దాసులకు దగ్గరగా వస్తాడు. దాసులు అడగడం వల్ల అల్లాకు ఎటువంటి లాభం లేదు కానీ తన దాసుల పట్ల అల్లా కరుణా కలిగి ఉంటాడు, ఇలాంటి అవకాశాలను అల్లా యొక్క దాసులు తప్పక వినియోగించుకోవాలి, ఆ సమయంలో ఎక్కువ దుఆలు చేయాలి, వేడుకోవాలి. దానివలన అతని కారున్యానికి అర్హులవుతారు, దీనివల్ల ప్రశాంతతతో పాటు ఎంతో మనశ్శాంతి కూడా కలుగుతుంది మరియు విశ్వాసం పెరుగుతుంది.

﴿وَسۡـَٔلُواْ ٱللَّهَ مِن فَضۡلِهِۦٓۚ إِنَّ ٱللَّهَ كَانَ بِكُلِّ شَيۡءٍ عَلِيمٗا﴾ [النساء: ٣٢]

మరియు అల్లా అనుగ్రహం కోసం ప్రార్థిస్తూ ఉండండి, నిశ్చయంగా అల్లాకు ప్రతిదాని పరిజ్ఞానం ఉంది.

«يا عبادي إني حرمت الظلم على نفسي وجعلته بينكم محرما فلا تظالموا يا عبادي كلكم ضال إلا من هديته فاستهدوني أهدكم يا عبادي كلكم جائع، إلا من أطعمته فاستطعموني أطعمكم يا عبادي كلكم عارًا إلا من كسوته فاستكسوني أكسكم».

ఓ నా దాసులారా ! అన్యాయాన్ని నేను నా కోసం నిషిద్ధం చేసుకున్నాను, అలాగే మీకు కూడా నిషేదించాను, కాబట్టి మీరు అన్యాయానికి పాల్పడకండి. ఓ నా దాసులారా నేను మార్గదర్శకం చేసినవారు తప్ప అందరూ మార్గ భ్రష్టులే, కావున మార్గ దర్శకం చేయమని మీరు నన్ను అడగండి నేను మార్గం చూపిస్తాను. ఓ నా దాసులారా ! నేనేవ్వైకైతే తినిపిస్తానో వారు తప్ప అందరూ ఆకలితో ఉన్నవారే, కావున మీరు నాకు ఆహారాన్ని తినిపించమని అడగండి, నేను ఆహారాన్ని తినిపిస్తాను. ఓ నా దాసులారా! నేనెవరినైతే దుస్తులు తొడిగిస్తానో వారు తప్ప అందరూ నగ్నంగా

ఉన్న వారే, కాబట్టి వస్త్రం తొడిగించమని నాకు అడగండి నేను వస్త్రం తొడిగిస్తాను. (ముస్లిం)

సయీద్ వారు ఇలా సెలవిస్తున్నారు : అబూ ఇద్రీస్ అల్ ఖౌలానీ వారు అబూ హురైరా వారి ఈ హదీసును చెప్పేటప్పుడు తన మోకాళ్లపై కూర్చొని చెప్పేవారు. హదీసు :

అబూ హురైరా రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : ఎవరైతే అల్లాను అడగాడో అతనిని అల్లా ఆగ్రహించుకుంటాడు.

ఎప్పుడూ అసలు అల్లాను వేడుకోనివాడు అల్లాను తన ప్రభువుగా, దైవానిగా చేసుకోవడం లేదనీ మరియు ఇటువంటి వ్యక్తిపై అల్లా ఆగ్రహం చెందుతాదని మనకు ఖురాను మరియు హదీసుల ద్వారా తెలుస్తున్నది.

ఎల్లప్పుడూ ఆయనను వేడుకోవ్వడమ్ తప్పనిసరి, ప్రతి నమాజులో మనం మార్గదర్శకం చేయమని అల్లాను వేడుకోవడం అనేది దీనినే సూచిస్తుంది.

మాకు మార్గ దర్శకం చేయి (اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ) అని ఏ విధంగా నైతే అల్లాను అడుగుతామో అలాగే అతనిని వేడుకోవడం కూడా తప్పనిసరి.

ఈ అర్థాన్నే ఒక కవి తన మాటలలో చాలా చక్కగా చెప్పాడు

మనిషి ఏమైనా అడిగితే కోపగించుకుంటాడు

అల్లాహ్ ఏమీ అడగకపోతే కోపగించుకుంటాడు

9

# తొమ్మిదవ ఆధారం:

అల్లా మాత్రమే చేయగలిగిన వాటిని ఇతరులతో అడగకూడదని దైవగ్రంథమైన కురాను మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి హదీసులతో స్పష్టమవుతుంది.

కష్టాలు వచ్చినప్పుడు దైవమైన అల్లా వైపు మరలడం అనేది అల్లా ప్రతి మనిషి నైజంలోనే పెట్టి ఉన్నాడు, అందువల్లనే బహుదైవారాధకులు కూడా అత్యంత క్లిష్ట సమయం వచ్చినప్పుడు తమ నిజమైన సృష్టికర్త వైపే మారాలి పెదుకుంటారు.

﴿هُوَ ٱلَّذِى يُسَيِّرُكُمْ فِى ٱلْبَرِّ وَٱلْبَحْرِ ۖ حَتَّىٰٓ إِذَا كُنتُمْ فِى ٱلْفُلْكِ وَجَرَيْنَ بِهِم بِرِيحٍ طَيِّبَةٍ وَفَرِحُوا۟ بِهَا جَآءَتْهَا رِيحٌ عَاصِفٌ وَجَآءَهُمُ ٱلْمَوْجُ مِن كُلِّ مَكَانٍ وَظَنُّوٓا۟ أَنَّهُمْ أُحِيطَ بِهِمْ ۙ دَعَوُا۟ ٱللَّهَ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ لَئِنْ أَنجَيْتَنَا مِنْ هَـٰذِهِۦ لَنَكُونَنَّ مِنَ ٱلشَّـٰكِرِينَ﴾ [يونس: ٢٢]

ఆయన (అల్లాహ్) యే! మిమ్మల్ని భూమిలోను మరియు సముద్రంలోనూ ప్రయాణింప జేయగలవాడు. ఇక మీరు ఓడలలో ఉన్నప్పుడు: అవి వారితో సహా, అనుకూలమైన గాలి వీస్తూ ఉండగా పోతూ ఉంటాయి మరియు దానితో వారు ఆనందిస్తూ ఉంటారు. (అకస్మాత్తుగా) వారి పైకి తీవ్రమైన తుఫాను గాలి వస్తుంది మరియు ప్రతి దిక్కు నుండి వారి మీదికి పెద్ద పెద్ద అలలు వస్తాయి మరియు వారు వాటి వల్ల వారు నిశ్చయంగా,

చుట్టుకోబడ్డామని భావించి, అల్లాహ్ ను వేడుకుంటారు. తమ ధర్మం (ప్రార్థన)లో కేవలం ఆయననే ప్రత్యేకించుకొని ఇలా ప్రార్థిస్తారు: "ఒకవేళ నీవు మమ్మల్ని ఈ ఆపద నుండి కాపాడితే మేము నిశ్చయంగా కృతజ్ఞతలు చూపేవారమై ఉంటాము!"

﴿وَإِذَا مَسَّكُمُ ٱلضُّرُّ فِى ٱلْبَحْرِ ضَلَّ مَن تَدْعُونَ إِلَّآ إِيَّاهُ ۖ فَلَمَّا نَجَّىٰكُمْ إِلَى ٱلْبَرِّ أَعْرَضْتُمْ ۚ وَكَانَ ٱلْإِنسَـٰنُ كَفُورًا﴾ [الإسراء: ٦٧]

మరియు ఒకవేళ సముద్రంలో మీకు ఆపద వస్తే ఆయన (అల్లాహ్) తప్ప, మీరు పిలిచేవారందరూ మిమ్మల్ని త్యజిస్తారు. కాని, ఆయన మిమ్మల్ని రక్షించి, ఒడ్డుకు చేర్చినపుడు, మీరు ఆయన నుండి ముఖం త్రిప్పుకుంటారు. వాస్తవానికి మానవుడు ఎంతో కృతఘ్నుడు.

మనుషులే కాకుండా ఇతర జీవులు కూడా అల్లా వైపే మరలే నైజాన్ని అల్లా సృష్టించి ఉన్నాడు. దైవప్రవక్త సులైమాన్ మరియు హూద్ హూద్ పక్షి గురించిన ప్రస్తావన చదివితే ఈ విషయం మనకు అర్థమవుతది.

﴿فَمَكَثَ غَيْرَ بَعِيدٍ فَقَالَ أَحَطتُ بِمَا لَمْ تُحِطْ بِهِۦ وَجِئْتُكَ مِن سَبَإٍۭ بِنَبَإٍ يَقِينٍ ﴿٢٢﴾ إِنِّى وَجَدتُّ ٱمْرَأَةً تَمْلِكُهُمْ وَأُوتِيَتْ مِن كُلِّ شَىْءٍ وَلَهَا عَرْشٌ عَظِيمٌ ﴿٢٣﴾ وَجَدتُّهَا وَقَوْمَهَا يَسْجُدُونَ لِلشَّمْسِ مِن دُونِ ٱللَّهِ وَزَيَّنَ لَهُمُ ٱلشَّيْطَـٰنُ أَعْمَـٰلَهُمْ فَصَدَّهُمْ عَنِ ٱلسَّبِيلِ فَهُمْ لَا يَهْتَدُونَ﴾ [النمل: ٢٢-٢٤]

"ఆ తరువాత ఎంతో సేపు గడవక ముందే అది వచ్చి ఇలా అన్నది: "నీకు తెలియని విషయమొకటి నేను తెలుసుకొని

వచ్చాను. నేను సబాను గురించి ఒక నమ్మకమైన వార్తను నీ కొరకు తెచ్చాను. నిశ్చయంగా, నేను అక్కడ ఒక స్త్రీని చూశాను. ఆమె వారిపై (రాణిగా) పరిపాలన చేస్తుంది. ఆమెకు ప్రతి వస్తువు ఒసంగబడి ఉంది. ఆమె దగ్గర ఒక గొప్ప సింహాసనం ఉంది. మరియు నేను ఆమెను ఆమె జాతివారిని అల్లాహ్'ను వదిలి సూర్యుడిని సాష్టాంగం (సజ్దా) చేయడం చూశాను. మరియు షైతాన్ వారి కర్మలను వారిని మంచివి తోచేటట్లు చేశాడు, తద్వారా వారిని సన్మార్గం నుండి నిరోధించాడు, కాబట్టి వారు సన్మార్గం పొందలేకపోయారు".

దైవేతరులను ఆరాధించే వారికి వ్యతిరేఖంగా ఒక పక్షి ఎలా చెప్పిందో మనం గమనించవచ్చు, ఎందుకంటే సర్వ జీవరాసులను అల్లా సహజ నైజం పై సృష్టించిఉన్నాడు. మనుషులను, జీన్నులను, మాట్లాడగలిగేవారిని, మాట్లాడలేని వారిని అందరినీ అల్లా ఇదే సహజ నైజం పై సృజించాడు.

10

# పడవ ఆధారం

దిగువ మనం చెప్పుకున్నట్టు మనిషి వెటినైతే ఆరాధిస్తున్నాడో వారు కూడా పుట్టుక పరంగా  తనలాంటి వారే అనే విషయం బుద్ధిపూర్వకంగా అతనికి తేలుసు, అయినా కూడా మనిషి వారినుండి సహాయం ఆర్థిస్తున్నాడు ? ఎలా ఆరాధిస్తున్నాడు? ఎలా శరణు వేడుకుంటున్నాడు మరియు సిఫార్సు అడుగుతున్నాడు, ఆహారం అడుగుతున్నాడు. అవి కూడా అతని లాంటి వారే అని తెలిసినా కూడా మనిషి సహజ సైజానికి విరుద్ధంగా ఇలా ప్రవర్తిస్తున్నాడు.

﴿قُلْ إِنَّمَآ أَنَا۠ بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰٓ إِلَىَّ أَنَّمَآ إِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ ۖ فَمَن كَانَ يَرْجُوا۟ لِقَآءَ رَبِّهِۦ فَلْيَعْمَلْ عَمَلًا صَٰلِحًا وَلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِۦٓ أَحَدًۢا﴾ [الكهف: ١١٠]

(ఓ ప్రవక్తా!) ఇంకా ఇలా అను: "నిశ్చయంగా, నేను కూడా మీలాంటి ఒక మానవుడనే! నాపై దివ్యజ్ఞానం (వహీ) అవతరింపజేయబడింది. నిశ్చయంగా, మీ ఆరాధ్య దేవుడు ఆ ఏకైక దైవం (అల్లాహ్) మాత్రమే! కావున తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాలు చేయాలి. మరియు ఆరాధనలో తన ప్రభువుతో పాటు మరెవ్వరినీ భాగస్వాములుగా (షరీక్ లుగా) కల్పించుకోరాదు."

﴿قَالَتْ لَهُمْ رُسُلُهُمْ إِن نَّحْنُ إِلَّا بَشَرٌ مِّثْلُكُمْ وَلَٰكِنَّ ٱللَّهَ يَمُنُّ عَلَىٰ مَن يَشَآءُ مِنْ

عِبَادِهِۦۖ وَمَا كَانَ لَنَآ أَن نَّأۡتِيَكُم بِسُلۡطَٰنٍ إِلَّا بِإِذۡنِ ٱللَّهِۚ وَعَلَى ٱللَّهِ فَلۡيَتَوَكَّلِ ٱلۡمُؤۡمِنُونَ ﴾ [إبراهيم: ١١]

వారి ప్రవక్తలు వారితో (ఇంకా) ఇలా అన్నారు: "నిశ్చయంగా, మేము మీ వంటి మానవులం మాత్రమే! కాని అల్లాహ్ తన దాసులలో తాను కోరిన వారిని అనుగ్రహిస్తాడు. మరియు - అల్లాహ్ అనుమతిస్తేనే తప్ప - మీ కొరకు ప్రమాణం తీసుకు రావటమనేది మా వశంలో లేదు. మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ మీదనే దృఢనమ్మకం ఉంచుకోవాలని.

﴿ إِنَّ ٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِ ٱللَّهِ عِبَادٌ أَمۡثَالُكُمۡۖ فَٱدۡعُوهُمۡ فَلۡيَسۡتَجِيبُواْ لَكُمۡ إِن كُنتُمۡ صَٰدِقِينَ ﴾[الأعراف: ١٩٤]

నిశ్చయంగా, మీరు అల్లాహ్ ను విడిచి ఎవరినైతే పిలుస్తున్నారో, వారు కూడా మీలాంటి దాసులే! మీరు వారిని పిలువండి, మీరు సత్యవంతులే అయితే మీ పిలుపుకు వారు సమాధానమివ్వాలి.

చివరికి తమ ఆధీనంలో ఉండి వాటిని చేయగలిగే అనుకూలత ఉన్నా కూడా అల్లానే అడగాలి తప్పిస్తే  ఆయన సృష్టిని అడగకూడదు, సాధారణంగా ఆరోగ్యం పాడైనప్పుడు కొందరు దుఆ చదివించుకోవడానికి వెంటనే ఇతరుల వద్దకు వెళుతుంటారు, కానీ అలా చేయకూడదు వారు ముందుగా  స్వయంగా వారే తమకోసం దుఆ చేసుకోవాలి, స్వయుంగా దుఆ చేయడానికే ప్రాధాన్యతనివ్వాలి. ప్రతి ముస్లిముకు మౌలికంగా సూరా ఫాతిహా, ఆయతుల్ కుర్సీ, ముఅవ్విజతైన్ వంటివి తెలిసి ఉంటాయి కాబట్టి తేలికగా వాటిని చదువుకోగలుగుతాడు.

ఒకవ్యక్తి తన కష్టం కోసం దుఆ చేసుకున్నప్పుడు చాలా ఏకాగ్రతతో, సంకల్ప శుద్ధితో వేడుకుంటాడు, పరితపిస్తాడు, కన్నీళ్లు కారుస్తాడు. తన గురించి ఇంత చిత్తశుద్ధితో బయటివారు చేయలేరు. తనకోసం తను మనస్సు లగ్నం చేసినట్టుగా ఇతరులు చేయలేరు.

అలాగే మరో విషయం ఏమిటంటే ఎవరికైనా ఉద్యోగం అవసరమైనప్పుడు ముందుగా దాని మార్గాల కోసం చర్చిస్తారు, ఎవరిని కలగాలి, ఎవరితో పరిచయాలు పెంచుకోవాలి వంటి భౌతిక విషయాల పైనే దృష్టి పెడతారు. కానీ ఇక్కడ ముందుగా దీని గురించి తమ సృష్టికర్త అయిన అల్లాను అడగాలి, ఆయనను వేడుకోవాలి.

ఇక్కడ ఈ విషయంలో ఒక నిజమైన  సంఘటనను మీతో పంచుకోవాలనుకుంటున్నాను. దీనిని ఖురానుకు సంబంధించి ఒక రేడియో  ప్రోగ్రాములో విన్నాను.

ఒక వ్యక్తి ఉద్యోగ వేటలో భాగంగా ఉద్యోగాలు ఇప్పించే ఆఫీసుకు వెళ్ళి ప్రయత్నించాడు కానీ ఆఫీసువారు అతనిని పట్టించుకోలేదు. దీని వల్ల అతని ఆర్థిక పరిస్థితి దిగజారుతూ వచ్చింది, ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలనే ఉద్దేశంతో అతను ఒక పెద్దాయన దగ్గరకు ఏమైనా సలహా ఇవ్వమని అడిగాడు. దానికి ఆ పెద్దాయన  ముందు సృష్టికర్త అయిన అల్లాను వేడుకోవలసినదిగా, ఆయనకు దగ్గరవ్వాల్సినదిగా సలహా ఇచ్చారు. దీనిపై అమలు చేస్తూ ఆ యువకుడు ప్రతి రోజు తెల్లారుజామున  ఫజర్ వేళకు ముందు నిద్రలేచి అల్లాను వేడుకోవడం మొదలు పెట్టాడు. తర్వాత

ఒక రోజు మళ్ళీ అదే ఆఫీసుకు ఉద్యోగం కోసం వెళ్ళాడు. అయితే ఈ సారి పరిస్థితి భిన్నంగా కనిపించింది. ఇదివరికి అతనిని పట్టించోని వ్యక్తులు అతనిని ఆదరించారు మరియు ఉద్యోగం ఇవ్వడానికి సానుకూలంగా స్పందించారు. విచిత్రమైన విషయం ఏమిటంటే మేము నీ కోసమే ఎదురు చూస్తున్నాము అని వారు చెప్పడం కొసమెరుపు.

﴿ وَقَالَ رَبُّكُمُ ٱدۡعُونِيٓ أَسۡتَجِبۡ لَكُمۡ ﴾ [غافر: ٦]

మరియు మీ ప్రభువు ఇలా అన్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. నిశ్చయంగా, ఎవరైతే నా ప్రార్థనల పట్ల దురహంకారం చూపుతారో, వారు తప్పక అవమానితులై నరకంలో ప్రవేశించగలరు."

﴿ وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌۖ أُجِيبُ دَعۡوَةَ ٱلدَّاعِ إِذَا دَعَانِۖ فَلۡيَسۡتَجِيبُواْ لِي وَلۡيُؤۡمِنُواْ بِي لَعَلَّهُمۡ يَرۡشُدُونَ ﴾ [البقرة: ١٨٦]

మరియు నా దాసులు, నన్ను గురించి నిన్ను అడిగితే: "నేను (వారికి) అతి సమీపంలోనే ఉన్నాను. పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపు విని, జవాబిస్తాను. కాబట్టి వారు సరైన మార్గం పొందటానికి, నా ఆజ్ఞను అనుసరించాలి మరియు నా యందు విశ్వాసం కలిగి ఉంటాలి." అని, చెప్పు.

పూర్వ కాలంలో ధర్మ పండితులు, పుణ్యపురుషులలో ఒకరైన అస్'బగ్ బిన్ జైద్ తన సొంత ఘటన గురించి ఇలా తెలియజేస్తున్నారు. ఒక సారి నాకూ, నా కుటుంబానికి తినడానికి ఏమీ లేకుండా పోయింది, మూడు రోజుల నుండి పస్తులున్నాము.

ఆ సమాయలో నా చిన్న కూతురు నా దగ్గరకు వచ్చి ఆకలేస్తుంది అని అడిగింది. నేను అక్కడనుంచి లేచి వదూ చేయడానికివేళ్లాను. వదూ తరువాత రెండు రెకాతులు నమాజు ఆచరించి దుఆ చేయడానికి నా రెండు చేతులను ఎట్టి వేడుకోసాగాను. ఈ స్థితిలో మంచి దుఆ చేయడం కూడా నేను మరచిపోయాను. అప్పుడు నేను అల్లాతో ఇలా అడిగాను : ఓ అల్లా నువ్వు నాకు ఆహారం దూరం చేశావు కానీ నా నుండి నిన్ను వేడుకునే భాగ్యం మాత్రం దూరం చేయకు.

అప్పుడు అల్లా ఇలా దుఆ చేయడాన్ని నా మనసులో వేశాడు. 'ఓ అల్లా నా దీనమైన స్వరముతో నిన్ను వేడుకుంటున్నాను, నా ఆశాలన్నీ నీపైనే పెట్టుకున్నాను, నువు తప్ప నా ద్వారాలనీ మూసుకుపోయాయి, నువ్వు తప్ప నా నుంచి అన్నీ దూరమైపోయాయి, ప్రతి విశ్వాసీ నీ పైనే నమ్మకం ఉంచుకున్నాడు, అత్యున్నత ఘనత కలిగినవాడవు నీవు, అత్యంత సుందరమైనవాడవు నీవు, ప్రతీదీ చేయగలిగిన సమర్ధుడవు నీవు, నీవు మాత్రమే మా అవసరాలు తీర్చేవాడివి. సర్వ లోక రాజ్యాధికారం నీ చేతిలోనే ఉంది, ఓ అల్లా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై నీ శుభాలను కురిపించు. ఆహారము మరియు జీవనోపాధి మార్గాలను నువ్వు నా కోసం తెరచి నాపై దయ తలచు, మరియు దీని గురించి తీర్పుదినాన నీకు సమాధానం చెప్పుకునే పరిస్తితి కల్పించకు, అందరికన్నా ఎక్కువ దయతలిచే, కరుణించేవాడా నేను నీ కరుణాను, దయను అర్థిస్తున్నాను'.

ఆ తరువాత నేను నా ఇంటి పైపు వల్లాను, అంతలోనే నా పెద్ద

కుమార్తె నాకు ఎదురుగా వచ్చి  ఇందాకే బాబాయి గారు వచ్చి ఈ డబ్బు సంచి, దానితో పాటు పిండితో నిండి ఉన్న సంచి, అలాగే బజారులో ఉండే అన్ని వస్తువులు ఇచ్చి వెళ్లారు అని చెప్పింది. అలాగే నా సోదరుడికి నా తరుపున సలాము చెప్పండి మరియు ఎప్పుడు కష్టం వచ్చినా ఆ దుఆ ను చేయమని చెప్పండి అని చెప్పారు అని మా అమ్మాయి చెప్పింది.

అస్'బగ్ ఇలా అంటున్నారు :  దైవం సాక్షిగా చెబుతున్నాను, నాకు సోదరుడు ఎవ్వరూ లేరు, వచ్చి ఇలా చెప్పిన ఆ వ్యక్తి అవరో కూడా నాకు తెలీదు.

ఇక్కడ నేను చెప్పేదేమంటే ఈ సంఘటనలో మనకో పెద్ద పాఠం ఉంది, ఆ వ్యక్తి దైవం వైపు మరలి, రెండు రెకాతులు నమాజు చదివి తన  రెండు చేతులను ఆయన వైపు ఎట్టి పెదుకున్నాడు. బదులుగా అల్లా వైపు నుండి వేగంగా అతడికి సహాయం చేరింది.

ప్రముఖ ఇస్లామీయ పండితులైన ఇబ్న్ హజ్మ్ వారు తెలిపిన ఒక సంఘటన గురించి తెలుసుముందాము. ఇది వారి తండ్రి అయిన హజ్మ్ వారి జీవితంలో జరిగిన ఒక నిజగాధ. వీరి తండ్రి అందలూసియా దేశ రాజు అయిన మన్సూర్ బిన్ అబీ ఆమిర్ దగ్గర మంత్రిగా చేసేవారు. ఈ విషయం గురించి అబ్నే హాజమ్ వారు ఇలా సెలవిచ్చారు : నాకు ఈ విషయం హిషామ్ బిన్ ముహమ్మద్ ఈ సంఘటనను తెలిపారు మరియు హిషామ్ కు ఆయన తండ్రి అయిన ముహమ్మద్ బిన్ అబీ ఆమిర్ వారు తెలిపారు.  ఒక సారి రాజు  మన్సూర్ బిన్ అనీ ఆమిర్ ప్రజలతో సమావాశాలు నిర్వహిస్తూ ఉన్నారు. ఒక సమావేశంలో ఒక

ఖైదీ తల్లి నేరస్తుడైన తన కొడుకు కోసం క్షమాభిక్ష అర్జీ కోరింది. ఆ ఖైదీ చేసి ఉన్న పెద్ద నేరం కారణంగా ఆ అర్జీ రాగానే రాజు కోపోద్రేకుడైపోరాడు. ఈ అర్జీ నాకు మళ్ళీ ఆ ఘటనను గుర్తు చేస్తోంది. వెంటనే తన కలము తీసి ఈ ఖైదీని ఉరి ఖంబానికి ఎక్కించేయండి రాయలనుకున్నాడు. కానీ ఉరివేసేయండి అని రాయడానికి బదులుగా  ఇటాన్ని విడిచిపెట్టేయండి అని రాసేసి మంత్రికిచ్చేశాడు. ఆ తరువాత ఇతన్ని గారు రాజు దగ్గరనుండి కలము తీసుకుని రాజు నిర్ణయాన్ని అమలు పరచడానికి పోలీసులకు లిఖితపూర్వక ఆదేశాన్ని రాయడం మొదలుపెట్టారు. అది చూసిన రాజు మీరేమి రాస్తున్నారు అని అని ప్రశ్నించాడు. మీరు ఇతనిని విడిచిపెట్టమని ఆదేశం రాశారు కదా ! దానిని అమలు చేయడానికి రక్షక భటులకు లేఖ రాస్తున్నాను అని తెలిపారు. రాజు ఒక్కసారిగా అసహనాన్ని , కోపాన్ని వ్యక్తపరుస్తూ ఇలా మీకు రాయమని ఎవరు చెప్పారు అని సెలవిచ్చాడు. వెంటనే తను రాసిన ఆ ఆదేశ పత్రాన్ని తీసుకొని చూసి నేను భ్రమ పడ్డాను అని చెప్పి ఆ ఆదేశాన్ని మార్చడానికి ముందు రాసిన 'విడిచిపెట్టండి' అనే పదం క్రింది ఒక రేఖ గీసి 'ఉరివేయండి' అని రాయాలనుకొని మరలా 'విడిచిపెట్టేయండి' అని రాసిచ్చాడు. మరలా ఆ లేఖను మీ నాన్నగారు తీసుకొని దానిలో ఉన్న ఆదేశం

ప్రకారంగా మళ్ళీ  ఆదేశపత్రాన్ని రాయడం మొదలుపెట్టారు. అది చూసి మీరేమి రాస్తున్నారు అని రాజు ప్రశ్నించాడు. దానికి మీ నాన్న ఇతనికి స్వేచ్ఛ ప్రసాదించే ఆదేశాన్ని లిఖిస్తున్నాను అని తెలిపారు. రాజు మళ్ళీ ఆ పత్రాన్ని లాక్కొని ఆ పదాన్ని కొట్టేసి ఉరితీయండి అని రాయబోయి  'విడిచిపెట్టండి' అని మళ్ళీ

రాసి ఇచ్చాడు. మూడోసారి కూడా అదే విషయం పునరావృతం అవడం చూసి రాజు  అమితాశ్చర్యానికి గురయ్యాడు. ఆ తరువాత నిజంగానే అతనిని వదిలేయాని ఆదేశించి ఇలా అన్నాడు, ఒకరిని అల్లాయే స్వేచ్ఛ ప్రసాదించాలని అనుకుంటున్నప్పుడు దానికి విరుద్ధంగా వెళ్ళే ధైర్యం నాకు లేదు అని బదులిచ్చాడు.

రాజు విషయంలో జరిగిన ఈ సంఘటనను ఒక సారి గమనించండి, అతను బలమైన కోరికతో తను కోరుకున్న దానిని అమలుపరచడానికి ప్రయత్నించాడు, అది కూడా మూడు సార్లు ప్రయత్నించాడు. కానీ తను కోరుకున్నది రాయలేకపోయాడు. తన ముందు జరుగుతున్న ఈ అసహజమైన విషయాన్ని గమనించి వెంటనే  అతనిని స్వేచ్ఛను ప్రసాదించి విడిచిపెట్టడానికి నిర్ణయించుకున్నాడు. అల్లా స్వేచ్ఛా ప్రసాదించాలనుకునేవాడికి నేను మరణ శిక్ష విధించే ధైర్యం నాకు లేదు అని సెలవిచ్చాడు.

అల్లా సెలవిచ్చిన ఈ యదార్థాన్ని చూడండి.

అల్లా తన దాసుడు మరియు అతని మనస్సుకు మధ్య వస్తాడు (8-24)

﴿فَإِذَا فَرَغْتَ فَانْصَبْ ۝٧ وَإِلَىٰ رَبِّكَ فَارْغَبْ﴾ [الشرح: ٧-٨]

"కావున నీకు తీరిక లభించినప్పుడు ఆరాధనలో నిమగ్నుడవైపో! మరియు నీ ప్రభువు నందే ధ్యానం నిలుపు".

అనగా అల్లా తప్ప ఇంకెవరివైపూ మరలకు అని అర్థం

# విషయ సూచిక


| | |
|---|---|
| ఒకటవ ఆధారం | 11 |
| రెండవ ఆధారం | 12 |
| మూడవ ఆధారం | 15 |
| నాల్గవ ఆధారం | 16 |
| ఐదవ ఆధారం | 20 |
| ఆరవ ఆధారం | 23 |
| ఏడవ ఆధారం | 25 |
| ఎనిమిదవ ఆధారం | 30 |
| తొమ్మిదవ ఆధారం | 33 |
| పదవ ఆధారం | 35 |

IslamHouse.com

IslamHouseTe Telugu.IslamHouse/ islamhouse.com/te/

islamhousete/ IslamHouseTe/

For more details visit
www.GuideToIslam.com

GUIDE TO ISLAM

contact us :Books@guidetoislam.com

GuidetoIslam.org Guidetoislam1 Guidetoislam www.Guidetoislam.com

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة


هاتف: ٩٦٦١١٤٤٥٤٩٠٠+ فاكس: ٩٦٦١١٤٩٧٠١٢٦+ ص ب: ٢٩٤٦٥ الرياض: ١١٤٥٧

ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH

P.O.BOX 29465 RIYADH 11457 TEL: +966 11 4454900 FAX: +966 11 4970126

# ఋజువు

ప్రవక్తలు, వారి అనుచరులు, పుణ్యపురుషులు తదితరవారందరూ జీవితంలో వారికి ఎదురైన ప్రతి సందర్భంలో కేవలం సర్వవిశ్వాన్ని సృష్టించిన, సర్వసృష్టికర్త అయిన అల్లాహ్ వైపే ఏ విధంగా మరలారో, కేవలం ఆయనతోనే ఎలా సహాయాన్ని అర్థించారో వాటికి సంబంధించిన ఆధారాలు దైవగ్రంథమైన ఖురాను మరియు దైవప్రవక్త ముహమ్మద్ (స) వారి సున్నతు ద్వారా వివరింపబడినది.




IslamHouse.com

Osoul Center
www.osoulcenter.com

Rabwah